క్లుప్తంగా

ఎమ్మెల్యే రూ.5 లక్షల విరాళం



విరాళాన్ని గ్రామస్తులకు అందజేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ముదిగుబ్బ: బూదనంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బూదలమ్మ అమ్మవారి కల్యాణ మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి రూ.5 లక్షల విరాళం ప్రకటించారు. విరాళం మొత్తాన్ని మంగళవారం ఆ గ్రామపెద్దలకు అందజేశారు. సర్పంచ్ వెంగళరెడ్డి, ఎంపీటీసీ శివారెడ్డి పాల్గొన్నారు.

కదిరి విద్యార్థుల ప్రతిభ

కదిరి అర్బన్: సిప్ అబాకస్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 26న హైదరాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి అబాకస్ పోటీల్లో కదిరి విద్యార్థులు సత్తాచాటారు. కదిరి సిప్ అబాకస్ నుంచి 19 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో 7వ స్థాయినుంచి జీ కార్తికేయన్ 3వ స్థానం, 10వ స్థాయి నుంచి పవన్ ద్వితీయ స్థానం, 11వ స్థాయి నుంచి గీష్మ మూడవ స్థానంలో నిలిచి బహుమతులు సాధించారు. మరో 11 మంది విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు.

క్రీడా విజేతలకు అభినందన



క్రీడాకారులను అభినందిస్తున్న డీఈఓ మీనాక్షి

పుట్టపర్తి: క్రీడా పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులను డీఈఓ మీనాక్షి అభినందించారు. వివరాలు.. ఇటీవల అనకాపల్లిలో జరిగిన రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో బుక్కపట్నం బాలుర ఉన్నత పాఠశాల టెన్త్ విద్యార్థి శ్రీనాథ్‌రెడ్డి ప్రతిభ చూపి తృతీయ స్థానంలో నిలిచాడు. అదేవిధంగా కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో (96 కేజీల విభాగం) ఇదే పాఠశాల విద్యార్థి సుభాష్ ద్వితీయ స్థానంలో నిలిచాడు. గణేష్‌రెడ్డి 81 కేజీల విభాగంలో తృతీయ స్థానంలో నిలిచాడు. మంగళవారం కొత్తచెరువులోని డీఈఓ కార్యాలయంలో సదరు క్రీడాకారులను డీఈఓ మీనాక్షి అభినందించారు. హెచ్‌ఎం జగదీశ్వర్, పీడీ నాగరాజు, ఏడీ రామకృష్ణ పాల్గొన్నారు.

పాడి రైతులకు రుణాలు

పుట్టపర్తి అర్బన్: గ్రామాల్లో పాడిపరిశ్రమను ప్రోత్సహించేందుకు విదేశీ సత్యసాయి భక్తుల సహకారంతోప్రభాత్ రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ మహిళలకు వడ్డీ లేని రుణాలు అందజేసింది. పుట్టపర్తి మండలం వెంకటారిపల్లి, బీడుపల్లి, కొత్తచెరువు మండలం బండ్లపల్లిలో 10 మంది చొప్పున 30 మందికి రూ.50 వేలు చొప్పున అందజేశారు. పీఆర్‌డీఎస్ కార్యదర్శి ప్రభాకరరెడ్డి, శ్రీసాయి గ్రామీణ పాడి రైతుల సంఘం అధ్యక్షురాలు నాగమణి పాల్గొన్నారు.

లడ్డూ వేలం

ధర్మవరం: కార్తీక మాసం సందర్భంగా పట్టణంలోని శివానగర్‌లో శ్రీ లక్ష్మయ్యస్వామి అవదూత తిక్కస్వామి వద్ద పూజలందుకున్న లడ్డూను మంగళవారం వేలం వేశారు. వైఎస్సార్‌సీపీ 6వ వార్డు ఇన్‌చార్జ్ కాచర్ల అంజి రూ.35వేలకు దక్కించుకున్నారు. సిద్ధి రాజేష్ పాల్గొన్నారు.

ట్రైనీ డీఎస్పీ పర్యటన

బత్తలపల్లి: గ్రామాల్లో అనుమానితులు సంచరిస్తే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్‌ఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం అర్ధరాత్రి ట్రైనీ డీఎస్పీ పృథ్వీతేజతో కలిసి బత్తలపల్లిలోని పలు కాలనీల్లో పెట్రోలింగ్ నిర్వహించారు. చోరీల నివారణకు ప్రజలు కూడా సహకారం అందించాలన్నారు.

అర్హులందరికీ పథకాలు



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

పుట్టపర్తి అర్బన్: పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని, ఎవరికైనా పథకాలు అందకుంటే తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా పంచాయతీ అధికారి విజయకుమార్ పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి మండలం కప్పలబండ, జగరాజుపల్లి గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ చిన్నపెద్దన్న, ఎంపీటీసీ మధురిమ, తహసీల్దార్ నవీన్‌కుమార్, ఎంపీడీఓ నాగేశ్వరరెడ్డి, ఏడి సనావుల్లా, డాక్టర్ జోత్స్న, ఈఓఆర్డీ అశోక్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: చింతలపల్లి, మల్కాపురం పంచాయితీలలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం డాక్టర్ పుష్ప ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. సర్పంచ్ నాగానందరెడ్డి, ఎంపీడీఓ సౌజన్యకుమారి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారిణి విద్యావతి, రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ముత్యాలరావు, కెనరా బ్యాంక్ మేనేజర్‌లు నాగభూషణ, రామక్రిష్ణ, ఏపీఎం రఘునాథరెడ్డి, పాల్గొన్నారు.

కదిరి అర్బన్: ఎగువపల్లి పంచాయతీ కార్యాలయంలో నోడల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం జరిగింది.

జగనన్నతో ప్రతి గడపలో సంక్షేమం

- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి



చీకటిమానిపల్లిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి

గాండ్లపెంట: సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి ఇప్పటివరకు జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలను గడప గడపకూ వెళ్లి ప్రజలకు వివరించి ఏపీకి వైఎస్ జగన్ ఎందుకు అవసరమో తెలియజేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు సూచించారు. మండల పరిధిలోని సోమయాజులపల్లి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శించారు. అనంతరం మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగనన్నకు దక్కుతుందన్నారు. సోమయాజులపల్లి గ్రామ సచివాలయ పరిధిలోనే రూ.28 కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరిగాయన్నారు. తూపల్లికి రోడ్డు నిర్మించి దశాబ్దాల కలను సాకారం చేశామన్నారు. ఆయా అభివృద్ధి పనులను ఇంటింటికీ వెళ్లి తెలియజేయాలన్నారు. ఎంపీపీ తాతం జగన్మోహన్, రామాంజులరెడ్డి, శ్రీరాములు,జిరాక్స్ రాజారెడ్డి, హుస్సేన్‌పీరా, రామకృష్ణ, కొండయ్య, డైరెక్టర్ పుల్లారెడ్డి, కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, బీసీ కన్వీనర్ జక్కల నరసింహగౌడ్, మాజీ కన్వీనర్ పోరెడ్డిచంద్రశేఖరరెడ్డి, ప్రతాపరెడ్డి, చలపతి సర్పంచ్ భుక్యా రవీంద్రారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఎస్పీ హైదర్‌వలీ, ఇక్బాల్,ఆర్బీకే చైర్మన్ శంకర్‌నాయుడు, డైరెక్టర్ శ్రీనునాయక్ పాల్గొన్నారు.

తనకల్లు: చీకటిమానిపల్లిలో ఏర్పాటు చేసిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి పాల్గొని మాట్లాడారు. చీకటిమానిపల్లి గ్రామ సచివాలయ పరిధిలో నాలుగున్నరేళ్లలో 15.21 కోట్లు ఖర్చు చేశామన్నారు. మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ రామాంజులమ్మ, ఎంపీటీసీ మాధవరెడ్డి, ఈఓఆర్డీ ఆనందయ్య, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నల్లచెరువు: కె.పూలకుంటలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి పాల్గొని సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఎంపీపీ రమణారెడ్డి, కన్వీనర్ హైదర్‌లి, ఎంపీడీఓ శకుంతల, సర్పంచులు, యూసుఫ్, శ్రీనాథ్‌రెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, టెంపుల్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగభూషణ, డైరెక్టర్ ఆదిమూర్తి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, సచివాలయ కన్వీనర్ డాక్టర్ శంకర్, మాజీ సర్పంచ్ అక్బర్, నరసింహులు, టెంపుల్ డైరెక్టర్ గోవిందురెడ్డి, స్కూల్ చైర్మన్ హిదయతుల్లా, నాగభూషణ యాదవ్ పాల్గొన్నారు.

తలుపుల: లక్కసముద్రంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే సిద్దారెడ్డి హాజరై సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్, ఎంపీపీ రఫీనాయక్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ టోపీరమణ పాల్గొన్నారు.

కదిరి అర్బన్: కదిరి కుంట్లపల్లి గ్రామంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జగనన్నను మళ్లీ గెలిపించుకుని మరిన్ని సంక్షేమ పథకాలు సాధించుకుందామని పేర్కొన్నారు. పార్టీ పతాకాన్ని, సంక్షేమ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సర్పంచ్ రజనీష్‌రెడ్డి పాల్గొన్నారు.

రూ.29.6 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు

ఎన్పీకుంట: గొకనపల్లిలో మంగళవారం నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి హాజరయ్యారు. గొకనపల్లి, టీ.ఎస్.పల్లి పంచాయతీలలో సుమారు రూ.29.6 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసి వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేశామని అన్నారు. ఎంపీపీ ఈటిరాము, మండల కన్వీనర్, ఎంపీటీసీ కొత్తరంగారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్లు ఓబుళరెడ్డి, బయారెడ్డి, ఉపసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, గ్రామ కన్వీనర్లు వెంకటేశ్వర్లు, సూరి, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ జయరామిరెడ్డి, మాజీ చైర్మన్ రాఘవయ్య పాల్గొన్నారు.

పెడపల్లి–2లో..

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం పెడపల్లి–2లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పుట్టపర్తి ఎంపీపీ ఏవీ రమణారెడ్డి హాజరై వైఎస్సార్‌సీపీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. నాలుగున్నర ఏళ్లలో పెడపల్లి–2 సచివాలయ పరిధిలో రూ. 23.10 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు అయ్యాయన్నారు. సర్పంచ్ మంగ్లీబాయి, అగ్రీ బోర్డు చైర్మన్ సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ధర్మవరం: నవరత్నాల పథకాలతో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాయని వార్డు సచివాలయాల కన్వీనర్ మాసపల్లి సాయికుమార్ తెలిపారు. పట్టణంలోని 16వ వార్డులో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులో రూ.22.14కోట్లతో చేపట్టిన అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాల వివరాలు ఉన్న బోర్డును ఆవిష్కరించారు. కౌన్సిలర్లు కేతాలోకేష్, బ్రహ్మయ్య, చింత పెద్ద యల్లయ్య పాల్గొన్నారు.

నల్లమాడ: దొన్నికోటలో మంగళవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని సర్పంచ్ రాగినేని సరస్వతి అధ్యతన జరిగింది. ఎంపీపీ డుంగావత్ సునీతాబాయి, వైస్ ఎంపీపీ–1, వైస్ ఎంపీపీ–2 యనమల ఉత్తమ్మ, పాల ఏకిరి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కుళ్లాయమ్మ, మండల కన్వీనర్ కే. సూర్యనారాయణ, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రసూల్, మాజీ సర్పంచ్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని గొట్లూరు–2 సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ రమాదేవి,సర్పంచ్ నందిని, ధర్మవరం రూరల్ జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ నులక రామయ్య, వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ రామలక్ష్మమ్మ, వైస్ సర్పంచ్ నాగలూరు మంజునాథరెడ్డి, పాల్గొన్నారు.

ఓడీచెరువు : మామిళ్లకుంట్లపల్లిలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎంపీపీ తుమ్మల పర్వీన్ బాను, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజు నాయుడు, సర్పంచు తొట్లి రంగారెడ్డి పాల్గొన్నారు. పంచాయతీ పరిధిలో రూ. 29 కోట్ల మేర అభివృద్ధి పనులు జరిగాయన్నారు. అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షామీర్ బాషా, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: బూదనంపల్లిలో ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్, మండల కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి, సచివాలయాల కన్వీనర్ మాల్లగుండ్ల భాస్కర్ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ వెంగల్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకట్ శివారెడ్డి, సేవే నాయక్ పాల్గొన్నారు.

తాడిమర్రి: కునుకుంట్ల గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి హాజరై సచివాలయాల మండల కన్వీనర్లు అల్లే సాయినాథ్‌రెడ్డి, మల్లప్పగారి మాధవరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులతో కలసి వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. మాజీ ఎంపీపీ వడ్డి గోపాల్‌రెడ్డి, నాయకులు వడ్డి లింగారెడ్డి, సల్లాపురం బాల రమణారెడ్డి, ఎంపీటీసీ పెద్దన్న పాల్గొన్నారు.

రామగిరి: ఎంసీపల్లి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కన్వీనర్ కర్రా హనుమంతరెడ్డి, సర్పంచు సిద్దన్నలు పార్టీ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ నాగార్జున, సర్పంచ్ మీనుగ నాగరాజు, ఎంపీటీసీ రామ్మోహన్, నాయకులు అంజి, రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



కునుకుంట్లలో ఇంటింటి ప్రచారం



రామగిరి: ఎంసీపల్లిలో పార్టీ జెండా ఆవిష్కరించిన వైఎస్సార్ సీపీ నాయకులు







గొట్లూరులో మాట్లాడుతున్న జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, దొన్నికోటలో బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం,ధర్మవరం: మాట్లాడుతున్న మాసపల్లి సాయికుమార్



పెడపల్లిలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

నేడు 'వై ఏపీ నీడ్స్ జగన్'

బత్తలపల్లి: ఓబుళాపురంలో బుధవారం సాయంత్రం 3 గంటలకు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి తెలిపారు.

నల్లచెరువు: ఎం.అగ్రహారం పంచాయతీ చెవిటివారిపల్లిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి, సానే హరినాథ్‌రెడ్డి, రాజశేఖర్ తెలిపారు.

యూటీఎఫ్ పట్టణ కమిటీ ఎంపిక

ధర్మవరం అర్బన్: యూటీఎఫ్ పట్టణ శాఖ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. పట్టణ అధ్యక్షుడుగా జింకా హరికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పోసా సాయిగణేష్, గౌరవాధ్యక్షుడుగా రామకృష్ణనాయక్, ఉపాధ్యక్షులుగా నాగేంద్రమ్మ, ఆంజనేయులు, కోశాధికారిగా రామంజినేయులు, జిల్లా కౌన్సిలర్లుగా లక్ష్మయ్య, నాగిరెడ్డి, రాంప్రసాద్, మేరివరకుమారి, ఆదిశేషు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

హిందూ ధర్మంపై ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ ప్రముఖులు

బత్తలపల్లి: హిందూ ధర్మప్రచారాలను ప్రోత్సహిద్దామని ఆర్ఎస్ఎస్(ఆంధ్రప్రదేశ్) సహ ప్రాంత ప్రచారక్ జనార్దన్ పిలుపునిచ్చారు. మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన సంఘమేశ్వర క్షేత్రంలో మంగళవారం సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ ధర్మ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతమార్పిడి ఆపడం, మతం మారిన వారిని వెనక్కి తెచ్చుకునేందుకు ఈ సమ్మేళనం జరుగుతున్నట్లు వివరించారు. భూమారెడ్డి, నాగమణమ్మ, బూర్గుల సుధాకర్ పాల్గొన్నారు.

వస్త్ర వ్యాపార సంఘం కార్యవర్గం



కోటి వెంకటేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ధర్మవరం అర్బన్: పట్టణంలో టెక్స్‌టైల్స్, రెడీమేడ్ వస్త్ర వ్యాపారుల అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా కోటి వెంకటేష్, గౌరవాధ్యక్షులుగా చలపతి, బీఎం బాషా, ఉపాధ్యక్షులుగా ధనుంజయ, రాము, కార్యదర్శులుగా మురళి, ఆవైస్, కోశాధికారులుగా సుధాకర్, శ్రీనాథ్, లీగల్ అడ్వయిజర్‌గా కేసీ చంద్రమౌళి, కార్యవర్గ సభ్యులుగా మరికొందరిని ఎన్నుకున్నారు.

'ఆడుదాం ఆంధ్రా'ను విజయవంతం చేద్దాం

బత్తలపల్లి/ధర్మవరం రూరల్/ధర్మవరం అర్బన్/ఎన్పీకుంట: గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడుదాం–ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని బత్తలపల్లి ఎంపీపీ బగ్గిరి త్రివేణి పేర్కొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో పాఠశాలల పీడీలు, కార్యదర్శులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. డిసెంబర్ 15 నుంచి క్రీడా పోటీలు ప్రారంభమవుతాయన్నారు. విద్యార్థులు పేర్లు నమోదు చేసుకునేందుకు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీఓ సాయిమనోహర్, ఎంఈఓలు చాముండేశ్వరి, సుధాకర్‌నాయక్ పాల్గొన్నారు. ధర్మవరం మండలంలో ఎంఈఓ గోపాల్ స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, పీఈటీలతో సమావేశం నిర్వహించారు. జిల్లా పీడీ అసోసియేషన్ చైర్మన్ అంజన్న పాల్గొన్నారు. ఎన్పీకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓలు గోపాల్‌నాయక్, సుబ్బిరెడ్డిలు వలంటీర్లతో సమావేశం నిర్వహించారు.

'పూలే అడుగు జాడల్లో నడుద్దాం'



కదిరిలో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి



జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

కదిరి: బడుగుల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుద్దామని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సాంఘిక సమానత్వం కోసం జ్యోతిరావు పూలే చేసిన కృషి అమోఘమన్నారు. ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సీఎం వైఎస్ జగన్ బడుగు బలహీన వర్గాలకు ఇస్తున్న ప్రాధాన్యత గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. నామినేటెడ్ పదవులతో పాటు నామినేషన్ పనుల్లో కూడా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేశారని, అందులోనూ మహిళలకు 50 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కూడా వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కొలిమి జిలాన్, పలువురు కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీకి చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఓడీచెరువు: అట్టడుగు వర్గాల ప్రజలు చైతన్యవంతులైతేనే జ్యోతిరావు పూలే ఆశయం సిద్ధించినట్లు అని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ సర్కిల్‌లో పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కన్వీనర్ రాజు నాయుడు, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మధు, చిన్నప్పయ్య, కేశవ పాల్గొన్నారు.

ధర్మవరం అర్బన్: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఈశ్వరయ్య, ఉరుకుందప్ప, బలరాముడు, బీకే ముత్యాలప్పలు సూచించారు. పట్టణంలోని కాలేజీ సర్కిల్ జ్యోతిరావ్‌పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని ఎల్‌పీ సర్కిల్‌లో జ్యోతిరావ్‌పూలే విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు కత్తె పెద్దన్న నివాళులర్పించారు.

మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి



శ్మశానవాటిక స్థలం మంజూరు పత్రాలను గ్రామస్తులకు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం చంద్రాయునిపల్లి గ్రామానికి శ్మశాన వాటికకు స్థలం కేటాయించి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తన మాటను నిలబెట్టుకున్నారు. కలెక్టర్ అరుణ్‌బాబు ఇచ్చిన మంజూరు పత్రాలను మంగళవారం ఎమ్మెల్యే తన కార్యాలయంలో గ్రామస్తులకు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో తాను గ్రామానికి వెళ్లినప్పుడు గ్రామస్తులు సమస్యను వివరించారన్నారు. కలెక్టర్‌తో మాట్లాడి సిద్దరాంపురం పొలంలోని సర్వే నంబర్ 711లో 1–40 ఎకరాలను శ్మశాన వాటికకు కేటాయించినట్లు తెలిపారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ రమణయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కేశప్ప, స్నేహిన్‌రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు మాధవరెడ్డి, ప్రసాద్,కేశప్ప పాల్గొన్నారు.

రాప్తాడు ఓటర్లూ.. తస్మాత్ జాగ్రత్త!

- 50 వేల ఓట్ల తొలగింపునకు పరిటాల సునీత కుట్ర
- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కనగానపల్లి: ఓటమి భయంతో టీడీపీ నాయకులు రాప్తాడు నియోజకవర్గంలో 50 వేల ఓట్ల తొలగింపునకు సిద్ధమయ్యారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని భానుకోట గ్రామంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో దౌర్జన్యంగా ఎన్నికల్లో రిగ్గింగు చేసిన చరిత్ర పరిటాల రవిది అన్నారు. కర్ణాటక నుంచి దొంగ ఓటర్లను తెచ్చుకొని గెలిచిన చరిత్ర పరిటాల సునీతది అని విమర్శించారు. ఇప్పుడు దొంగే దొంగ అన్నట్లుగా రాప్తాడు నియోజకవర్గంలో దొంగ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేయడం సిగ్గుచేటన్నారు. ఇందుకోసం ఆమె ఇప్పటికే తన పార్టీ కార్యకర్తల ద్వారా 27 వేల ఓట్లు తొలగించాలని ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయించి, మరో 23 వేల దరఖాస్తులు సిద్ధం చేసినట్లు తెలుస్తోందన్నారు. కానీ వీటి కోసం ఓటర్లే దరఖాస్తు చేసినట్లు సృష్టించి, వాటి తొలగింపునకు అధికారులను బెదిరించేందుకు పూనుకున్నారన్నారు. వీటి తొలగింపునకు కోర్టులకు వెళ్తామని చెప్తున్నారని, దీని ద్వారా ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కును కాలరాసేందుకు టీడీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారన్నారు. కాగా ఈ ఓటర్లంతా ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందుతున్నవారేనని, నియోజక వర్గంలోని ఓటర్లంతా తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదా అని పరిశీలించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంపీపీ భాగ్యమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, నాయకులు నాగముని, సుధీర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వనభోజనాలు



కార్యక్రమంలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణులు

కదిరి అర్బన్: కార్తీక మాసం సందర్భంగా కాళసముద్రం ఫారెస్ట్ గెస్ట్‌హౌస్‌లో మంగళవారం కదిరిలోని విశ్వబ్రాహ్మణులు వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రాజశేఖరాచారి, శంకరాచారి, అరుణాచారి, రమేష్‌బాబు పాల్గొన్నారు.

దంపతులపై దాడికి యత్నం

నల్లచెరువు: మండల పరిధిలోని పాత రైల్వే స్టేషన్ సమీపంలో నివాసముంటున్న రమణారెడ్డి దంపతులపై మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి దాడికి యత్నించాడు. స్థానికులు వచ్చి అతనికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఎస్‌ఐ లింగన్న మాట్లాడుతూ నిందితుడు మతిస్థిమితం లేనట్టు ప్రవర్తిస్తున్నాడని తెలిపారు.

రూ.36 వేల రికవరీకి ఆదేశాలు

తలుపుల: మండలంలో 2022–2023 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధిపనులపై జరిగిన సమాజిక తనిఖీకి సంబంధించి మంగళవారం ఎంపీడీఓ కిరణ్‌మోహన్‌రావు అధ్యక్షతన బహిరంగ ప్రజా వేదిక నిర్వహించారు. పీడీ విజయేంద్ర ప్రసాద్, ఏపీడీ శివశంకర్, విజిలెన్స్ సెక్టార్ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు. అవకతవకలకు సంబంధించి రూ.36,829 రికవరీకి ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. ఎంపీపీ రఫినాయక్, ఏఓ రామానాయక్, ఈఓపీఆర్డీ శకుంతల పాల్గొన్నారు.

ఎన్పీకుంట: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ ఈటిరాము అధ్యక్షతన ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు రూ.10,44,17,972తో చేపట్టిన ఉపాధి పనులపై జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయేంద్రప్రసాద్ నివేదికను చదివి వినిపించారు. రూ.14,884 రికవరీకి ఆదేశించినట్లు తెలిపారు.

పరపతి సంఘాల బలోపేతమే లక్ష్యం

పుట్టపర్తి టౌన్: పరపతి సంఘాలతో పాటు, పరపతేతర వ్యాపారాలను బలోపేతం చేసి సంఘాలను లాభాల్లోకి తీసుకపోవడమే లక్ష్యమని (డీఎల్‌సీఓ) డివిజనల్ కో ఆపరేటివ్ ఆఫసర్ రామచంద్రయ్య పేర్కొన్నారు. ఏడీసీసీ బ్యాంక్ పుట్టపర్తి బ్రాంచ్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ సహకార యూనియన్ లిమిటెడ్ సౌజన్యంతో మంగళవారం సంఘం అధికారులు, కార్యదర్శులు, సభ్యులకు శిక్షణా తరగతులు నిర్వహించి పరపతి సంఘాల బలోపేతంపై అవగాహన కల్పించారు.

విద్యుత్ మోటర్ల చోరీని అరికట్టండి

కొత్తచెరువు: విద్యుత్ మోటర్లు చోరీకి గురవుతున్నాయని మీర్జాపురం బంగారుచెన్నేపల్లి, కొత్తదేవరపల్లి గ్రామాల రైతులు మంగళవారం సీఐ రాగిరి రామయ్యకు ఫిర్యాదు చేశారు. చోరీలు అరికట్టాలని కోరారు.

నేడు మున్సిపల్ సమావేశం

ధర్మవరం: మున్సిపల్ కార్యాలయంలో

సంక్షిప్త సమాచారం

ఈనెల 29న ఉదయం 11గంటలకు మున్సిపల్ సమావేశం నిర్వహించనున్నట్లు చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి మంగళవారం మంగళవారం తెలిపారు. కౌన్సిలర్లు, అధికారులు హాజరుకావాలన్నారు.

నేడు మండల సమావేశం

బత్తలపల్లి: ఎంపీడీఓ కార్యాలయ సమావేశం హాలులో బుధవారం ఉదయం 10 గంటలకు మండల సమావేశం జరగనుందని ఎంపీడీఓ సాయిమనోహర్ మంగళవారం తెలిపారు.

గుండెపోటుతో మహిళ మృతి

బత్తలపల్లి: మండలంలోని మాల్యవంతం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, స్టోర్ డీలర్ వెంకటేష్ భార్య పుణ్యవతి(42) గుండెపోటుతో మృతి చెందింది. వెంకటేష్ తన కుమారునితో కలిసి ఆదివారం అరుణాచలం వెళ్లారు. మంగళవారం తెల్లవారుజామున ఇంటికి చేరుకున్నారు. ఇంతలో పుణ్యవతి తనకు గుండెల్లో నొప్పిగా ఉందని తెలపడంతో ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. వైఎస్సార్‌సీపీ నేతలు మాదిరెడ్డి జయరామిరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, బగ్గిరి బయపరెడ్డి, గుర్రం నరసింహారెడ్డి వెళ్లి నివాళులర్పించారు.

తూపల్లిలో రైతు..

తలుపుల: తూపల్లి గ్రామానికి చెందిన రైతు కే.నాగేంద్రకుమార్‌రెడ్డి(69) మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. మృతునికి భార్య ఇంద్రమ్మ, ముగ్గురు కుమారులు ఉండగా చిన్న కుమారుడు అనీల్‌కుమార్‌రెడ్డి సైన్యంలో పనిచేస్తూ గతంలో వీరమరణం పొందాడు.

మీటింగ్ హాల్ ప్రారంభం

ప్రశాంతినిలయం: ఎనుములపలి పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన మీటింగ్ హాల్‌ను మంగళవారం డీఎంహెచ్ఓ కృష్ణారెడ్డి ప్రారంభించారు. సూపరింటెండెంట్ కృష్ణయ్య, డాక్టర్ కేసీనాయక్ బాబా ఫక్రుద్దీన్, తిప్పయ్య, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

ప్రశాంతి నిలయం: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని డీఎంహెచ్ఓ కార్యాలయంలో మంగళవారం జిల్లాలో ఏడు స్వచ్ఛంద సంస్థలకు చెందిన మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. వైద్యాధికారి కృష్ణారెడ్డి, డాక్టర్ తిప్పయ్య, ఫక్రోద్దీన్ పాల్గొన్నారు.

పౌష్టికాహార కిట్ల ప ంపిణీ

కదిరి టౌన్: పవర్ గ్రిడ్ సౌజన్యంతో కదిరి ప్రభుత్వ ఆస్పత్రిలో టీబీ రోగులకు కదిరి వైఎస్సార్‌సీపీ నాయకుడు డాక్టర్ పి.వి.పవన్ కుమార్‌రెడ్డి మంగళవారం పౌష్టికాహారం అందజేశారు. తలుపుల, గాండ్లపెంట, పట్నం , నంబూలపూలకుంట, తనకల్లు, నల్లచెరువు మండలాల్లో ఆహార కిట్లను అందజేశారు. విశ్వనాథ్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు.